అసౌకర్యాల కళాశాల

- విద్యార్థులకు మరుగుదొడ్లు కరువు
- కనీస వసతులకు నోచుకోని విద్యాలయం
- ప్రహరీ లేక ఇబ్బందులు


సమస్యలకు నిలయంగా మారిన మాగనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

మాగనూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను పట్టించుకునే వారు లేక ప్రాభావాన్ని కోల్పోతుంది. కళాశాలలో అసౌకర్యాలు రాజ్యామేలుతున్నాయి. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైన సంగం విద్యా సంవత్సరం ముగుస్తున్న పాత సమస్యలే విద్యార్థులను, అధ్యాపకులను వెంటాడుతున్నాయి. కనీస సదుపాయాలు కరువైన కళాశాలలో ఎలా చదివేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఒకప్పుడు మంది విద్యార్థులతో కళకళలాడిన కళాశాల నేడు 261 మంది విద్యార్థుల స్థాయికి పడిపోయింది. కళాశాలలో కనీస వసతులు కల్పించి, ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, ల్యాబ్ రూమ్స్, టాయిలెట్స్, లెక్చరర్స్‌ను కేటాయించాలని కోరుతున్నారు.

ప్రహరీ లేక తిప్పలు..

గతంలో మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం పాఠశాల తరగతులు, మధ్యాహ్నా, కళాశాల తరగతుల నిర్వహణతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 2012లో ప్రభుత్వ జూనియర్ కళాశాల సువిశాలమైన ప్రదేశంలో నిర్మించారు. తరగతులకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే కళాశాలకు ప్రహరీ లేక కళాశాల స్థల అన్యక్రాంతి కావడంతోపాటు పశువులు, మూగజీవులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఒకటి, రెండికి ఆరుబయటే..

కళాశాల మొదటి సంవత్సరంలో ప్రస్తుతానికి 146 అడ్మిషన్ తీసుకున్నారు. ఇక రెండో సంవత్సరంలో 115మంది విద్యార్థులు ఉన్నారు. ముఖ్యంగా బాలుర మరుగుదొడ్లు లేకపోవడంతో వారు ఒకటి, రెండికి ఆరుబయటకు వెళ్తున్నారు.

ఖాళీ పోస్టులతో చదువులు..

మాగనూర్ కళాశాలలో లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అతిథి అధ్యాపకులు కూడా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే లైబ్రేరియన్ పోస్టు కూడా ఖాళీగానే ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలి..



మరుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే మరుగుదొడ్లు నిర్మించాలి. కొంతమంది టాయిలెట్స్‌కు బయటకు వెళ్తున్నారు. ప్రహరీ కూడా కట్టాలి. మైదానం చదును చేస్తే ఆటలు ఆడుకునే అవకాశం ఉంది. – మహేశ్వరి మొదటి సంవత్సరం, మాగనూర్ కళాశాల

పోస్టులు భర్తీ చేయాలి..



ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి. విద్యార్థులకు సబ్జెక్ట్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలి. ఇప్పటికైనా అవసరమైన మేర లెక్చరర్స్‌ను నియమించాలి.
– సుదర్శన్, సీఈసీ మొదటి సంవత్సరం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి వచ్చింది. వాటి పరిష్కారం కోసం తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను త్వరలోనే పరిష్కరిస్తాం.
– సుదర్శన్‌రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

గీత కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలి


మాట్లాడుతున్న సంఘం నాయకులు

ఊట్కూరు: ప్రభుత్వం గీత కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలని గౌడసంఘం జిల్లా నాయకులు మహేష్‌గౌడ్ కోరారు. ఆదివారం బిజ్వార్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. తాటి, ఈతవనాలు పెంచేందుకు ప్రభుత్వం గీత కార్మికులకు భూములను అందించాలని కోరారు. గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి గీత కార్మికులకు సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవిగౌడ్, నారాయణగౌడ్, సురేందర్‌గౌడ్, వెంకటప్ప గౌడ్, నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ


వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్న కళాకారులు

మద్దూరు: ఇటీవల ఖమ్మంలో వచ్చిన వరద వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వారికి అండగా మేమున్నమంటూ కొడంగల్ నియోజక వర్గ నిరుద్యోగ కళాకారులు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో విరాళాల సేకరణ చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విరాళాలు సేకరించి వరద బాధితులకు అందజేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిలు, ఉపాధ్యక్షుడు కృష్ణ, కళాకారులు బాలు, రాజు, పార్వతీశం, నవనీత, సావిత్రి పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణకు డాక్టరేట్



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఉమ్మడి జిల్లాలోని మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన దేవమ్మ, భీమన్న కుమారుడు లక్ష్మినారాయణకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఈమేరకు ఆయన తెలుగుశాఖ ఆచార్యుడు సాగికమలాకర్ ఆధ్వర్యంలో 'కె విశ్వనాథ్ చలనచిత్ర కథలు– సామాజిక జీవన చిత్రణ' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించారు. ఈమేరకు డాక్టరేట్ అందుకున్న ఆయనకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందులు తెలిపారు.

అవోపా జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



ఆత్మకూర్: అవోపా వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఆత్మకూర్‌కు చెందిన దోమ శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని వాసవీభవన్‌లో జరిగిన రాష్ట్ర సదస్సులో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేశారు. ఆత్మకూర్‌కు చెందిన శ్రీనివాస్‌కు జిల్లా అవోపా పదవి రావడంపై ఆర్యవైశ్య సంఘం నాయకులు చంద్రశేఖర్, వెంకటేష్, నాగరాజు, ప్రవీణ్‌కుమార్, శివరాజ్, జగదీష్ తదితరులు హర్షం ప్రకటించారు.

బీసీల్లో రాజకీయ చైతన్యం రావాలి

మక్తల్: బీసీల్లో రాజకీయ చైతన్యం రావాలని బీసీ సేన జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బీసీల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఆయన మాట్లాడారు.. రాష్ట్రంలో 54 శాతం బీసీలుంటే వారిని సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకే పరిమితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాగనూర్ మండల నూతన అధ్యక్షుడిగా హోటల్ అంజప్ప, కృష్ణా మండల అధ్యక్షుడిగా మేకల భీమప్పను ఎంపిక చేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి భీమయ్య, శంకర్, నర్సింహులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నారాయణపేటలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

నారాయణపేట: స్థానిక ఆదర్శ ఉన్నత పాఠశాలలో 1998–1999 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆదివారం శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ మేరకు.. పూర్వ విద్యార్థులు తమ తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను శాలువాతోసన్మానించారు. ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, రాఘవేంద్రచారి, వెంకటేష్, శశిధర్, సుదర్శన్, సక్సేనా, వీరన్న, జనార్ధన్, వెంకటేశ్వరరెడ్డి, శశికళ, శ్రీలత మరియు పూర్వ విద్యార్థులు జితేందర్ పటేల్, బాలరాజు, మమత, శైలజ, కవిత, సురేష్ రెడ్డి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుకు పూర్వ విద్యార్థులకు ఆదివారం మండల కేంద్రంలోని గ్రీన్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ మేరకు.. వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. అనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు సలీం, బుగ్గప్ప, స్వామి, షబ్బీర్, రాములు, అనంత్‌రెడ్డి, సిద్దు, అరుణ, సుశీల, మల్లికార్జున్, రాజారత్నం, బాలకిష్టప్ప పాల్గొన్నారు.

కోస్గి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 1989–90 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం స్థానిక పంచాక్షరీ గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈమేరకు.. తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు. వివిధ రంగాల్లో స్థిరపడ్డవారు కొందరు, ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్నవారు కలుసుకుని తమ సాధకబాదకాలను చర్చించికుని మురిసిపోయారు. నరేందర్, జగన్మోహన్‌రెడ్డి, నాగులపల్లి నరేందర్, మధు, వర ప్రసాద్, తెలుగు నరేష్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 91–92 విద్యాసంవత్సరం పదోతరగతి చుదువున్న పూర్వవిద్యార్థులు స్థానిక గీతం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ మేరకు.. తమ చిన్ననాటి జ్ఞాపకాలతో ఆత్మీయ అనుబంధాలను పంచుకున్నారు. అనంతరం తమ గురువులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


కోస్గిలో సన్మానం పొందిన గురువులతో పూర్వ విద్యార్థులు


దామరగిద్దలో పూర్వవిద్యార్థులతో ఉపాధ్యాయులు

క్లుప్తంగా

విజేతలకు బహుమతుల ప్రధానం



మరికల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలో గెలుపొందిన విజేతలకు రాత్రి బహుమతులను అందజేశారు. అండర్ 14, అండర్ 17బాల, బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు జీహెచ్‌ఎం నాగరత్నమ్మ బహుమతులు అందజేశారు. అలాగే సొంత ఖర్చులతో షీల్డ్‌లను అందజేసిన ఆదిత్య మెడికల్ దుకాణ యాజమాని సతీస్‌కుమార్, కబడ్డీ క్రీడాకారుడు రాజశేఖర్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, రాజేష్, బాల్‌రాజ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు



మాగనూర్: మండలంలోని వడ్వాట్‌లోని పలు కాలనీలో అధికారుల నిర్లక్ష్యంతో తాగునీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. తాగునీటి కొళాయిలకు ట్యాప్‌లు బిగించాల్సి ఉండగా కొందరు తమకు అవేవి పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి




కృష్ణా: గడినాడ కన్నడ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఆదివారం కర్ణాటక మంత్రి బోసేరాజ్‌కు రాయచూర్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు.. ఎంఈఓ నిజా ముద్దీన్ మాట్లాడుతూ.. గతకొంత కాలంగా కన్నడ విద్యార్థులకు కర్ణాటక ప్రభుత్వం ఉన్నత విద్యలో హాస్టల్ ప్రవేశాల్లో న్యాయం చేయడం లేదని ఆరోపించారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన కుల, ఆదాయ ధ్రువ పత్రాలను కర్ణాటక ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ గడినాడ ప్రాంత విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు నాగబూషణం, నాగరజ్‌తోపాటు గడినాడ ప్రాంత విద్యార్థులు ఉన్నారు.

షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం

మక్తల్: తెలంగాణ రాష్ట్ర షూటింగ్‌బాల్ పోటీలను ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి, రాష్ట్ర బీజేపీ నాయకులు కొండయ్య ఆదివారం పట్టణంలోని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ అక్టోబర్ 3నుంచి 5 వరకు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో జరిగే పోటీలకు పంపుతామన్నారు. క్రీడా పోటీల్లో దాదాపు 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం, రఘు ప్రసన్నభట్, పీడీలు దామోదర్, రూప, రమేష్‌కుమార్, దాయోదర్, శ్రీలత, నిఖిత, విష్ణువర్ధన్, పుష్పలత పాల్గొన్నారు.

కరాటేలో సత్తాచాటిన విద్యార్థులు

నారాయణపేట: హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ రాయల్ ఫంక్షన్‌హాల్‌లో కరాటే ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చీఫ్ ఆర్గనైజర్ మహమ్మద్ ఖాజావుద్దీన్ నిర్వహించిన జాతీయస్థాయి కరాటే కుంగ్ ఫు ఛాంపియన్‌షిప్ పోటీలలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులు సత్తాచాటినట్లు కోచ్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల కటాస్ విభాగంలో రాజేశ్వరి, బాలుర కటాస్ విభాగంలో అభిలాస్ బంగారు పతకాలను సాధించినట్లు తెలిపారు. జాతీయస్థాయిలో సత్తా చాటి పథకాలు సాధించిన విద్యార్థులను అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, చీఫ్ఆర్గనైజర్ కజావుద్దీన్, రవికుమార్, విక్రమ్ ,శ్రీరాములు, సాయి యాదవ్, నాగరాజులు అభినందించారు.



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న ఏఎస్‌ఐ అంజనేయులు


ప్రజలతో మాట్లాడుతున్న కానిస్టేబుల్ బాలరాజు

నారాయణపేట: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఐ అంజనేయులు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డు హనుమాన్ ఆలయం వద్ద పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.. బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం, పలు సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికావొద్దన్నారు. సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదుల చేయాలన్నారు. ఏఎస్‌ఐ అంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పీసీ హన్మంతు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మద్యపానం సేవించి వాహనాలు నడపొద్దు..

వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపొద్దని హెడ్ కానిస్టేబుల్ బాలరాజు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపొద్దన్నారు. వాహనదారులు మెయిన్‌రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలన్నారు. పోలీసులు సంతోష్, నరేష్, వాహనదారులు, యువకులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిద్దాం


అమ్మవారికి ధరించే చీరలను అందిస్తున్న దాత వడ్ల మోనేషాచారి

నర్వ: దుర్గమాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పెద్దకడ్మూర్ ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తుందన్నారు. ఈ తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ధరించే ప్రత్యేక చీరలను దాతలు వడ్ల మౌనిక మోనేషచారి అర్చకులకు అందించారు. వివిధ రూపాలలో వర్ణశోభితమైన అలంకరణలో అమ్మవారు దర్శనిచ్చేదుకు అవసరమైన చీరలను అందించిన దాతలను అర్చకులు అభినందించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

3నుంచి దేవి నవరాత్రుల ఉత్సవాలు

మరికల్: మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణంలో వచ్చేనెల 3 నుంచి దేవి నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జగదీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 3నుంచి 12వరకు వివిధ రూపాల్లో దర్శనమిచే అమ్మవారికి భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవ వేడుకలను భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాల పంపిణీ


లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు

నారాయణపేట: మండలంలోని కోటకొండలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ పత్రాలను లబ్ధిదారులకు కొటకొండ గ్రామ పంచాయతీ అధికారి చాణిక్యరెడ్డి, ప్రత్యేక అధికారి రాములు చేతులమీదుగా అందజేశారు. మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రాములు గౌడ్, విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు సహకరించండి


మాట్లాడుతున్న ఉద్యమకారులు

ఆత్మకూర్: పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు హాశం, రాజ్ కిరణ్, యూసూఫ్, కురుమూర్తి కోరారు. ఆదివారం వారు స్థానికులతో సమావేశమై.. రాష్ట్రం సిద్ధించి దశాబ్దకాలం అవుతున్నా విగ్రహం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పాత కరెంట్ ఆఫీస్ వద్ద విగ్రహం ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నామని పార్టీలకు అతీతంగా చేయూతనివ్వాలని కోరారు. దాతలు ముందుకొచ్చి సహకారం అందించాలని త్వరలోనే విగ్రహం ఏర్పాటు చేస్తామని వివరించారు.

ఉత్సాహంగా తైక్వాండో ఎంపికలు


ఎంపికలను ప్రారంభిస్తున్న పీడీలు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–14, అండర్–17 విభాగాల బాల, బాలికల తైక్వాండో ఎంపికలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి దాదాపు 40 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో పీడీలు వేణుగోపాల్, జగన్‌మోహన్‌గౌడ్, వడెన్నతోపాటు సురేందర్‌బాబు, జి.సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కోయిల్‌కొండ: తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ అధ్యక్షుడిగా జాహీద్‌ను ఆదివారం జిల్లా అధ్యక్షుడు కృష్ణముదిరాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మంగ్యానాయక్, మడుగువెంటకయ్య, ప్రధానకార్యదర్శిగా కావాలిగోపాల్, కార్యదర్శులుగా లక్ష్మారెడ్డి, తుకారం, మోహన్, ప్రచారకార్యదర్శి భరత్‌గౌడ్, కోశాధికారిగా దుబ్బరాజేశ్వర్ తదితరులను ఎన్నుకున్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి శివన్న, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: లంబాడీ భాషకు ఉన్న లిపిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ కళాభవన్‌లో మహాగర్జన.. నంగారా భేరి నిర్వహించారు. ట్రైకార్ చైర్మన్ డా.తేజావత్ బెల్లయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాతృభాషలో చదువుకుంటే ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. లంబాడీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, నాయకులు డా.సుజాత, రఘునాయక్, కైలాష్‌నాయక్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.